@netifocusnews @focustv

www.netifocusnews.com

TS-18-0006625

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMNTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | మంగళవారం, 03 అక్టోబర్ 2023 | సంపుటి: 01 | సంచిక : 24 | పేజీలు: 04




కాంగ్రెస్ అధికారంలోకి

## రావడం పక్కా

గ్యారెంటీ పథకాలతో బిఆర్ఎస్‌లో వణుకు

ఉచిత బియ్యం..ఉచిత సిలిండర్లకు సిద్దంగా బిఆర్ఎస్

త్వరలోనే మేనిఫెస్టో ప్రకటిస్తాం అన్న రేవంత్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్2:** కాంగ్రెస్ జోరు ఆపడం ఎవరి తరం కాదని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీభవన్ లో సోమవారం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా అని అన్నారు. బిఆర్ఎస్ పని అయిపోయింది.. ఆ పార్టీని ఎవరూ నమ్మే పరిస్థతి లేదని ఆయన చెప్పారు. ఓటమి భయంతో రైతులకు పింఛన్, ప్రజలకు ఉచిత సిలిండర్లు, సన్న బియ్యం ఇచ్చేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సిద్ధమయ్యారని తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి కొంతమంది ముఖ్య నేతలు కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు సిద్దంగా ఉన్నారని రేవంత్ పేర్కొన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి ఖామని, ఆ పార్టీకి 25 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. సర్వేల్లో ఓసిల కంటే బిసిలకు 2 శాతం తక్కువ ఉన్నా బిసిలకే మిగతా 2లో..

కోమటిరెడ్డి వెంకటరెడ్డి

# దమ్ముంటే సూర్యాపేటలో పోటీ చెయ్

తీగలు పట్టుకో కరెంట్ ఉందో లేదో తెలుస్తది

మాది బరాబర్ కుటుంబ పాలనే..

- తెలంగాణ యావత్తూ కేసీఆర్ కుటుంబమే
- మాది గాంధీ వారసత్వం.. మోడీది గాడ్సే వారసత్వం
- సూర్యాపేట ఐటి టవర్స్ ప్రారంభంలో మంత్రి కెటిఆర్



**నేటి ఫోకస్ న్యూస్, సూర్యాపేట-అక్టోబర్2:** కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి దమ్ముంటే సూర్యాపేటలో పోటీ చేయాలని మంత్రి కెటిఆర్ సవాల్ విసిరారు. ఎవరికి డిపాజిట్ రాదో తెలుస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సవాల్ చేస్తున్నాని అన్నారు. ఎంతమంది వచ్చినా సరే.. బస్సులు మావే.. ఖర్చులు మావే.. ఏం టైమ్‌కు పోయినా ఓకే. కరెంటు తీగలు పట్టుకుంటే తెలుస్తుంది. కరెంటు ఉందో లేదో అంటూ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో..



నేడు మనోహరాబాద్-సిద్దిపేట

## రైలు ప్రారంభం



- త్వరలోనే తిరుపతి-బెంగళూరు నగరాలకు ట్రైన్ సేవలు
- మంత్రి హరీశ్‌రావు వెల్లడి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్2:** మనోహరాబాద్-సిద్ధిపేట మధ్య మంగళవారం రైలును ప్రారంభించనున్నట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. త్వరలోనే తిరుపతి-బెంగళూరు నగరాలకు ట్రైన్ సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రకటించారు. సిద్ధిపేటలో మిగతా 2లో..

టీచర్ దెబ్బలకు

## చిన్నారి మృతి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్2:** హైదరాబాద్ రామంతపూర్‌లోని వివేక్‌నగర్‌లో దారుణం చోటు చేసుకుంది. హోంవర్క్ చేయలేదని.. టీచర్ కొట్టడంతో యూకేజీ విద్యార్థి హేమంత్‌కు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో హేమంత్ మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హోంవర్క్ చేయలేదని పలకతో యూకేజీ విద్యార్థి హేమంత్ తలపై టీచర్ మిగతా 2లో..

నేడు నిజామాబాద్ జిల్లాలో

## ప్రధాని మోదీ పర్యటన

పలు అభివృద్ధి పథకాల శంకుస్థాపన

పబ్లిక్ మీటింల్‌లో పాల్గొనే అవకాశం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్2:** ప్రధాని మోడీ నేడు తెలంగాణలో పర్యటించనున్నారు. నిజామాబాద్ జిల్లా పర్యటనకు వస్తున్న ప్రధాని వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మిగతా 2లో..



గ్రామాలను కడిగిన

## ముత్యంలా చేశాం..



- రాష్ట్రాన్ని తేవటమే కాకుండా అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న సీఎం కేసీఆర్
- మళ్లీ బిఆర్ఎస్‌కే పట్టం కట్టాలి
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**నేటి ఫోకస్ న్యూస్, హన్మకొండ-అక్టోబర్2:** సత్యం, అహింస మార్గాన బ్రిటిష్ వారి నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీజీ అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్‌లో వారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అహింసా మార్గంలో ఏదైనా చేయగలం అని నిరూపించిన మిగతా 2లో..

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో

## జనసేన

జనసేన పార్టీ తెలంగాణ ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి వెల్లడి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్2:** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు జనసేన పార్టీ ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణలోని 32 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ తెలంగాణ ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి వెల్లడించారు. మిగతా 2లో..





నిత్య నూతనంగా వెలువడుతూ..

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

9848488596

FOCUS TV TELUGU

## నేడు మనోహరాబాద్–సిద్దిపేట
# రైలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

వీఎన్ఎస్ కన్వెన్షన్‌ను హరీశ్‌రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావును మరోసారి సిద్దిపేట ఎమ్మెల్యేగా లక్షన్నర ఓట్లకుపైగా మెజారిటీతో గెలిపించాలని ఆర్యవైశ్యులు తీర్మానించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లో అన్నం పెట్టిన సిద్దిపేట సిద్దిపేట వైశ్యులదేనన్నారు. ఈ నెల 5న వెయ్యి పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తామని, త్వరలోనే సిద్దిపేటలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## నేడు నిజామాబాద్ జిల్లాలో
# ప్రధాని మోదీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి..)

కొట్టడంతో.. చిన్నారి హేమంత్ అక్కడిక్కడే స్పృహతప్పి పడిపోయాడు. వేంటనే స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులు బాలుడిని ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో స్కూల్ ముందు కుటుంబ సభ్యుల తల్లిదండ్రుల ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## టీచర్ దెబ్బలకు
# చిన్నారి మృతి

(మొదటి పేజీ తరువాయి..)

కొట్టడంతో.. చిన్నారి హేమంత్ అక్కడిక్కడే స్పృహతప్పి పడిపోయాడు. వేంటనే స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులు బాలుడిని ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో స్కూల్ ముందు కుటుంబ సభ్యుల తల్లిదండ్రుల ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు, గ్యారంటీలు ఉత్తుత్తి హామీలే

**– ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు**

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్2:

ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాయకులు మధ్య ఉన్న అంతర్గత విభేదాలను విడిచి పెట్టాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రస్తావిస్తూ గతంలో తెలంగాణలో ఏం అభివృద్ధి చేశారు. మళ్ళీ ఇప్పుడు హామీలతో మోసం చేసేందుకు ముందుకు వస్తున్నారు కాంగ్రెస్ పార్టీ వాళ్ళు .. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కనిపించే ఈ నాయకులను నమ్మకండి అని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు, గ్యారంటీలు ఉత్తుత్తి హామీలే అని ఆరోపించారు. కల్లబొల్లి మాటలతో గ్యారెంటీగా అభివృద్ధి చేస్తాం అని మాయ మాటలు చెప్పే వాళ్ళని నమ్మకండి అని ఆయన సూచించించారు. 60 ఏళ్ళు పరిపాలించి ఏం చేశారు అని ఆయన ప్రశ్నించారు. గత తొమ్మిదేళ్లకు ముందు ఉన్నటు వంటి అన్ని సమస్యలను పరిష్కరించిన నాయకుడు కేసీఆర్ అని తెలియ చేశారు. అప్పుల పాలైన రైతులను ఆదుకున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని పేర్కొన్నారు .. రైతుబంధు పథకం ద్వారా రైతులకు మేలు చేసిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని వ్యాఖ్యానించారు. రెండు విడతలలో 35 వేల కోట్లు రుణమాఫీ చేసిన నాయకుడు కేసీఆర్ అని మరోసారి గుర్తు చేసారు. గిరిజన యూనివర్సిటీ పేరు చెప్పి మాయ మాటలు మోస పూరిత వాగ్దానాలను ఇచ్చే బిజెపిని నమ్మవద్దని పేర్కొన్నారు.

# పాలమూరును హైదరాబాద్ తరహాలో తీర్చిదిద్దుతున్నాం

**– ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

నేటి ఫోకస్ న్యూస్, మహబూబ్‌నగర్‌టౌన్–అక్టోబర్2:

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం అభివృద్ధి పరుగులు పెడుతున్నదని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ.17.70 కోట్లతో చేపట్టిన సీసీరోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు సోమవారం మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌ను హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. జంక్షన్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నామని పేర్కొన్నారు. మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలు తీర్చామన్నారు. శిల్పారామం, కేసీఆర్ ఎకో అర్బన్ పార్కు, బైపాస్‌రోడ్డుతో పాలమూరు ముఖచిత్రం మారిపోయిందన్నారు. అంతకుముందు భూత్పూర్–మహబూబ్‌నగర్ రహదారిలో భగీరథ కాలనీ వద్ద ఉన్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. గాంధేయ మార్గంలోనే రాష్ట్రాన్ని సాధించామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోన గాంధీరోడ్ హైస్కూల్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గాంధీ వంటి మహనీయులు చేసిన పోరాటం వల్లే నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. పభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు తమ బడిని బాగు చేసుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆనంద్‌కుమార్‌గౌడ్, నీరజ, ప్రవీణ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఎన్ఐఏ దాడులు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్2:

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎన్ఐఏ దాడులు నిర్వహిస్తున్నది. హైదరాబాద్‌తోపాటు ఏపీలోని 60 చోట్ల పలువురు లాయర్లు, పౌరహక్కుల నేతల ఇండ్లలో జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. నెల్లూరులోని ఉస్మాన్ సాహెబ్ పేటలో ఉన్న జిల్లా పౌరహక్కుల సంఘం నేత ఎల్లంకి వెంకటేశ్వర్లు ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆయన పౌరహక్కుల సంఘంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయనకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇక పౌరహక్కుల ఉద్యమంలో కీలకంగా పనిచేస్తున్న అన్నపూర్ణ, అనూశ నివాసాల్లోనూ ఎన్ఐఏ అధికారులు సోదాలు చేస్తున్నారు. తిరుపతిలో ఉంటున్న న్యాయవాది క్రాంతి చైతన్య, నెల్లూరులో అరుణ, గుంటూరులో డాక్టర్ రాజారావుతోపాటు ప్రకాశం జిల్లాలోని చీమకుర్తికి చెందిన కుల నిర్మూలన పోరాట సమితి నాయకుడు దుడ్డు వెంకట్రావు, సంతమాగులూరులో ఓరు శ్రీనివాస రావు, రాజమంత్రిలోని బొమ్మెరలో పౌర హక్కుల నేత నాజర్, హార్లిక్స్ ఉద్యోగి కోనాల లాజర్, శ్రీకాకుళం జిల్లాలో కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మిస్కా కృష్ణయ్య ఇండ్లలో ఎన్ఐఏ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఇక హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందని ప్రముఖ న్యాయవాది, పౌరహక్కుల సంఘం నేత సురేశ్ ఇంటిపై ఎన్ఐఏ దాడి చేసింది. సురేశ్‌తోపాటు ఆయన బంధుమిత్రుల ఇండ్లలోనే సోదాలు నిర్వహిస్తున్నారు. వీరికి మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని, రిక్రూట్‌మెంట్‌కు సహాయసహకారాలు అందిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

## కోమటిరెడ్డి.. దమ్ముంటే
# సూర్యాపేటలో పోటీచెయ్

(మొదటి పేజీ తరువాయి..)

వారంటీ లేని గ్యారంటీలు కాంగ్రెస్ పార్టీవి. ఆరు దశబ్దాలు పాలించినా ఏమీ చేయకుండా మళ్లీ ఆరు గ్యారంటీలా అంటూ మండిపడ్డారు. సూర్యాపేటలో ఐటీ హబ్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించిన సందర్భంలో కాంగ్రెస్, బీజేపీలపై మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు.మాట్లాడారు. ఓటుకు నోటు కేసులో దొరికి ఎమ్మెల్యే సీట్లు అమ్ముకునే వారి మాటలు నమ్మొద్దు. ప్రధాని మోడీ అన్నట్లుగానే మాది కుటుంబ పాలనే. అద్భుతాలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీది వారసత్వ రాజకీయమే. మాది మహాత్మాగాంధీ వారసత్వం.. మోడీది గాంధీని చంపిన గాడ్సే వారసత్వం. మంత్రి జగదీష్ రెడ్డి చేసిన సేవ, అభివద్ధికి 50 వేల మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. తొమ్మిదేళ్లలో సూర్యాపేటలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏనాడూ కరెంట్ సక్కగా ఇవ్వలేదని విమర్శించారు. ఐటీ హబ్‌లో మహాత్మ గాంధీ పుట్టినరోజు పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కెటిఆర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కెటిఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి దమ్ముంటే సూర్యాపేటలో పోటీ చేయాలని సవాల్ విసిరారు. కరెంట్, మంచినీళ్లు ఇవ్వని కాంగ్రెస్ ఇప్పుడు మాటలు చెబుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకే వారంటీ లేదని, ఇప్పుడు ఎలా గ్యారంటీలు ఇస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రూ.200 పెన్షన్ ఇవ్వనోళ్లు ఇప్పుడు నాలుగు వేల పెన్షన్ ఇస్తా అంటే ఎలా నమ్మాలి అని ఎద్దేవా చేశారు. టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. ఎంఎల్ఎ టిక్కెట్లు అమ్ముకుంటున్నోడు రేపు రాష్ట్రాన్ని అమ్మరా? అని నిలదీశారు. మాది గాంధీ వారసత్వం.. బిజెపిది గాడ్సే వారసత్వం అని విమర్శలు గుప్పించారు. ప్రధాని పాలమూరుకు వచ్చి నోటికొచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ ధ్వజమెత్తారు. మాట్లాడితే చేతగాని మాటలు. కేసీఆర్‌ది కుటుంబ పాలన అని అంటున్నాడు. బరాబర్ కుటుంబ పాలనే అందులో అనుమానమే లేదు. ఎందుకంటే.. కేసీఆర్ 4 కోట్ల మందికి కుటుంబ పెద్ద. 70 లక్షల మంది రైతులకు, వారి కుటుంబాలకు రైతుబంధు ఇచ్చి ఆదుకుంటున్నాడు. 5 లక్షల మంది దివ్యాంగులకు నెలకు రూ. 4 వేలు పెన్షన్లు ఇచ్చి ఆసరాగా నిలబడి ఊతకర్ర అయ్యారు. 13 లక్షల మంది ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మి కింద లక్షా నూట పదహారు ఇచ్చి మేనమామ అయ్యారు. కేసీఆర్ కిట్ ఇచ్చి అన్నగా నిలబడ్డాడు. దళితబంధు ఇచ్చి దళితులను ఆదుకుంటున్నారు. ఇన్ని రకాలుగా అండగా నిలబడ్డ కేసీఆర్‌ది కుటుంబ పాలనే. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలది వసుదైక కుటుంబం. ఈ కుటుంబానికి కేసీఆర్‌నే పెద్ద. ఇందులో నాకెలాంటి అనుమానం లేదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. రాణి రుద్రమ్మ రాజసంతో వెలిగిన కాకతీయుల వారసత్వం మాది. మాకున్నది తెలంగాణ తెగువ.. తెలంగాణ పౌరుషం. రాణి రుద్రమ్మ వారసత్వం కాబట్టే.. గొలుసుకట్టు చెరువులు అభివృద్ధి చేసుకున్నాం. గొప్ప గొప్ప ఆలయాలు.. యాదాద్రి వంటి ఆలయాలను కట్టుకున్నాం. ఆనాడు కాకతీయులు చేసిన పనిని ఈనాడు మళ్లీ కేసీఆర్ చేస్తున్నారు. ఆదివాసీ యోధుడు కుమ్రం భీం వారసత్వం మాది. అందుకే ఆనాడు కుమ్రం భీం జల్ జంగల్ జమీన్ అంటే.. ఈ రోజు అదే జల్ జంగల్ జమీన్ నినాదాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్‌ది. పక్కా మాది కుమ్రం భీం వారసత్వమే. బహుజన వీరుడు సర్వాయి పాపన్న వారసత్వం మాది. బడుగు వర్గాలకు బలమిచ్చేలాగా, చేతి, కుల వృత్తులకు కొత్త ఊపిరినిచ్చిన ప్రభుత్వం ఇది. దళిత జాతి వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ వారసత్వం మాది. గురుకుల విప్లవంతో అణగారిన బిడ్డల్లో అక్షర వెలుగులు నింపుతున్న ప్రభుత్వం మాది. వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు పెట్టి అద్భుతాలు చేస్తున్న ప్రభుత్వం మాది. ఉద్యమాల్లో అసువులుబాసిన అమరుల ఆశయాల వారసత్వం మాది. శ్రీకాంతాచారి ఆశయాల వారసత్వం మాది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదాన్ని ఇవాళ విధానంగా మార్చుకొని, సమర్థవంతంగా అమలు చేస్తున్న రాజకీయ వారసత్వం మాది. నా తెలంగాణ తల్లి కంజాత వల్లి అని చెప్పిన దాశరథి, కాళోజీల సాంస్కృతిక వారసత్వం మాది. తల్లి తెలంగాణకు జన్మనిచ్చి, అస్థిత్వాన్ని ఆకాశమంత ఎత్తుకు నిలబెట్టిన తనయుడి ప్రభుత్వం, వారసత్వం, కేసీఆర్ నాయకత్వం మా సొంతం అని కేటీఆర్ ఉద్ఘాటించారు. మా మీద మాట్లాడే మోదీది ఏ వారసత్వం అని కేటీఆర్ ప్రశ్నించారు. మాది జాతిపిత మహాత్మాగాంధీ వారసత్వం. నీది గాంధీని చంపిన గాడ్సే వారసత్వం. దిక్కుమాలిన పార్టీ నీది. మా మీద మాట్లాడే ముందు ఒకటికి రెండు సార్లు ఒళ్లు దగ్గర పెట్టుకోని మాట్లాడితే కాంగ్రెసోళ్లకైనా, బీజేపోళ్లకైనా మంచిది. చేతనైతే ఏం చేస్తారో చెప్పండి.. ఏం చేశారో చెప్పండి అని కేటీఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కెటిఆర్ తోపాటు మంత్రి జగదీశ్ రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, పలవురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి
# రావడం పక్కా

(మొదటి పేజీ తరువాయి..)

టికెట్లు ఇస్తామని చెప్పారు. బిసిలకు బిఆర్ఎస్ ఇచ్చిన సీట్ల కంటే ఎక్కువే ఇస్తామని మరోసారి రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఒకేసారి 115 మంది అభ్యర్థులను ప్రకటించి గులాబీ బాస్, సీఎం కేసీఆర్ ముందుంటే.. ఒక్క అభ్యర్థులను పక్కనెట్టి మిని మేనిఫెస్టో, గ్యారంటీ స్కీములను ప్రకటించి జనాల్లోకి దూసుకెళ్తోంది కాంగ్రెస్. ఇక బీజేపీ అయితే.. కేంద్రం నుంచి కమలనాథులను తీసుకొచ్చి మరీ రాష్ట్రంపై వరాల జల్లు కురిపించే యత్నం చేస్తూ వస్తోంది. దీంతో.. అధికార పార్టీకి దిక్కుతోచని పరిస్థితి అయ్యింది. కాంగ్రెస్ గ్యారెంటీ స్కీముల ప్రకటన తర్వాత బిఆర్ఎస్ అడ్రస్ కనిపించకుండా పోయిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీని 25 సీట్లు దాటనివ్వం. ఈ నెలలో కాంగ్రెస్ మేనిఫెస్టో ఉంటుంది. మేనిఫెస్టోలో మరిన్ని ఆయుధాలు బయటపెడతాం. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్ళు మళ్ళీ మేనిఫెస్టో అనడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఏం చెప్పినా ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరు. చేరికలు కంటిన్యూగా కొనసాగుతాయి. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవడం ఎవరితరం కాదు. అధికారం కోల్పోతామని కేటీఆర్, హరీష్ రావు భయపడి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు రెడీ అయ్యాయి.. ఏఐసీసీ ఆమోదం తెలపగానే ప్రకటిస్తాం. కేసీఆర్ మానస పత్రికల్లో రోజూ నా వార్తలు వేస్తున్నారు. దాన్ని బట్టి నన్ను వాళ్ళు ఎంత సీరియస్‌గా తీసుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చని రేవంత్ అన్నారు. కాంగ్రెస్‌లో బీసీ ఆశావాహుల కోసం పీసీసీ చీఫ్‌గా నేను కొట్లాడుతాను. సర్వే లో ఓసి, బీసీకి సమాన రిజల్ట్ వస్తే బీసీకే టిక్కెట్ ఇస్తాం. తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని బీసీలు అడగడంలో తప్పులేదు. బీఆర్ఎస్ బీసీలకు ఇచ్చిన సీట్ల కంటే మేం ఎక్కువ ఇస్తాం' అని రేవంత్ రెడ్డి ప్రకటనే చేశారు. ఇప్పటికే ఆరు గ్యారెంటీ స్కీములు, వర్గాల వారిగా డిక్లరేషన్లు, మిని మేనిఫెస్టో ప్రకటించిన కాంగ్రెస్.. త్వరలోనే మరో అదిరిపోయే మేనిఫెస్టోతో రాబోతోందని రేవంత్ స్పష్టం చేశారు. ఇంకా అసలు సిసలైన సినిమా ముందున్నది అనే రేవంత్ చెప్పారు. ఇప్పటి వరకూ ఒకలెక్క.. ఇకపై ఒక లెక్క అంటూ బీఆర్ఎస్‌కు అవాక్కయ్యేలా మేనిఫెస్టో, చేరికలు, టికెట్లు, సీట్ల గురించి రేవంత్ ప్రకటనలు చేశారు. కాంగ్రెస్ గ్యారెంటీ స్కీములతోనే లాక్కోలేక.. పీక్కోలేక.. తర్జన భర్జన పడుతున్న బీఆర్ఎస్.. పథకాలు ప్రకటిస్తుందని మండిపడ్డారు.

## తెలంగాణ అసెంబ్లీ బరిలో
# జనసేన

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష నెరవేర్చడమే లక్ష్యంగా మహిళలు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ.. వచ్చే ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తున్నట్లు మహేందర్ రెడ్డి తెలిపారు. పోటీ విషయమై ఐదు రోజుల కిందట తమ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకున్నట్లు వివరిం చారు. పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి తొమ్మిదేళ్లలో జనసేన పార్టీ తెలంగాణలో అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తోందని పేర్కొ న్న మహేందర్ రెడ్డి.. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ప్రకటించి జనసేన పార్టీ తమ బలాన్ని చాటుకుందన్నారు. అయితే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఏ పార్టీతో పొత్తు ఉండదని ఇక్కడి నేతలు స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రదేశ్?లో తెలుగు దేశంతో కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు జనసేన అధిపతి పవన్ కల్యాణ్ ఇటీవలే ప్రకటించారు. అయితే తెలంగాణలో మాత్రం ఒంటరిగానే పోటీ చేస్తామని పార్టీ తెలంగాణ ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి వెల్లడించారు. మూడునెలల ముందు నుంచే 32 నియోజకవర్గాలకు బాధ్యులను నియమించి పార్టీ కార్యకలాపాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. జనసేన పోటీ చేస్తున్న స్థానాలు.. జీహెచ్ఎంసీ పరిధిలోని మల్కాజిగిరి, కూకట్?పల్లి, ఎల్బీనగర్, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, పటాన్?చెరు, సనత్?నగర్, ఉప్పల్ నియోజకవర్గాలతోపాటు నాగర్ కర్నూలు, వైరా, ఖమ్మం, మునుగోడు, కొత్తగూడెం, అశ్వారావుపేట, పాలకుర్తి, నర్సంపేట, స్టేషన్ ఘన్?పూర్, హుస్నాబాద్, రామగుండం, జగిత్యాల, నకిరేకల్, హుజూర్ నగర్, మంథని, కోదాడ, సత్తుపల్లి, వరంగల్ వెస్ట్, వరంగల్ ఈస్ట్, ఖానాపూర్, మేడ్చల్, పాలేరు, ఇల్లెందు, మధిర నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేయనున్నట్లు మహేందర్ రెడ్డి ప్రకటించారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థులను త్వరలోనే ఖరారు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సమయానికి మార్పులుంటే పార్టీ అధ్యక్షుడు పవన్? కల్యాణ్? సూచిస్తారని తెలిపారు. త్వరలోనే తెలంగాణలో పవన్?కల్యాణ్? వారాహి యాత్ర ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ యాత్ర కృష్ణా జిల్లా అవనిగడ్డలో జరుగుతోంది.

## సీఎం కేసీఆర్ కృషితో నెరవేరిన
# సొంతంటి కల

**– డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**

నేటి ఫోకస్ న్యూస్, సంగారెడ్డి–అక్టోబర్2:

పేదల సొంత ఇంటి కలను నిజం చేసిన ఘన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని సంక్షేమ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం కొల్లూరులో 6,067 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనల నుంచి పురుడు పోసుకుందే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం అన్నారు. అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు ఉచితంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడైనా ఉచితంగా పేదలకు అన్ని సౌకర్యాలతో కూడిన ఇల్లు ఉచితంగా ఇస్తున్నారా? ఉచితంగా ఇండ్లు నిర్మించి ఇస్తున్నట్లు నిరూపిస్తే వెంటనే నా పదవికి రాజీనామా చేస్తానని ప్రతి పక్షాలకు సవాల్ విసిరారు. ఇల్లు లేని పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం కోసం లక్ష ఇండ్లు నిర్మించాం. అవసరమైతే మరో లక్ష ఇండ్లను నిర్మిస్తాం. ఎవరు కూడా ఆందోళ చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ అందరికీ ఆదర్శప్రాయుడు

**– చిరుమర్తి లింగయ్య**

నేటి ఫోకస్ న్యూస్, నల్లగొండ, అక్టోబర్2:

గాంధీజీ అడుగుజాడల్లో మనమంతా నడవటమే మనం ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అహింసా మార్గంతోనే స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ. కుల, మతవర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలన్నదే ఆయన అభిమతం అన్నారు. హిందూ, ముస్లింల ఐక్యత కోసం ఎంతో కషి చేశారని చెప్పారు. బ్రిటిషర్స్‌కు వ్యతిరేకంగా స్వాతం త్ర్యోద్యమంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. నేటి యువతరం గాంధీజీ అడుగుజాడలలో నడవాల ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాలను కడిగిన
# ముత్యంలా చేశాం..

(మొదటి పేజీ తరువాయి..)

వ్యక్తిగా గాంధీజీ చరిత్రలో నిలిచిపోయారన్నారు. గాంధీ చూపిన అహింసా మార్గంలో స్వరాష్ట్రం సాధ్యం చేసి, వలసలు తగ్గించిన గొప్ప నేత సీఎం కేసీఆర్. దేశానికి గాంధీజీ స్వాతంత్ర్యం తెస్తే, మన రాష్ట్రానికి కేసీఆర్ స్వాతంత్ర్యాన్ని తెచ్చారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారు. ప్రతి గ్రామాన్ని కడిగిన ముత్యంలా తయారు చేశాం. మన గ్రామాలను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దామని చెప్పారు. స్వచ్ఛ భారత్‌లో మన రాష్ట్రమే నంబర్ వన్‌గా నిలిచామన్నారు. ఇవే గాక రైతులకు నూతన రెవెన్యూ చట్టం, రైతు బంధు,రైతుబీమా లాంటి పథకాలతో రైతుల కష్టాలు తీరుస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, కూడా చైర్మెన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్, అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్టోబర్ రెండోవారంలో
# అభ్యర్థుల జాబితా..

**తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్2:

తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. కిషన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా అమిత్ షా తో భేటీ అయ్యారు. అమిత్ షా తో అభ్యర్థుల ఎంపిక అంశం, పార్టీ లో నెలకొన్న పరిస్థితి లు, మోడీ సభ పై కిషన్ రెడ్డి చర్చించినట్లు సమాచారం. మోడీ సభ పై కూడా కిషన్ రెడ్డి వివరించినట్లు, తెలంగాణ లో మరిన్ని మోడీ సభలు పెట్టాలని ఆలోచనలో బీజేపీ ఉన్నట్లు తెలుస్తోంది. నిర్మల్, కరీంనగర్ లలో కూడా మోడీ బహిరంగ సభలు ఉండే అవకాశం ఉంది. నిన్న రాత్రి పొద్దుపోయే వరకు సమావేశం అయిన బీజేపీ రాష్ట్ర ముఖ్య నేతలు.. అభ్యర్థుల ఎంపిక పై కసరత్తు చేసిన నేతలు.. కొన్ని నియోజక వర్గాలకు పేర్లని ఖరారు చేసినట్టు సమాచారం. నెక్ట్స్ జరిగే కేంద్ర ఎన్నికల కమిటీ మీటింగ్ లో తెలంగాణ అభ్యర్థులు పై చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ రెండోవారంలో తెలంగాణ అభ్యర్థుల లిస్ట్ ప్రకటన ఉంటుందని ఆయన అన్నారు. అక్టోబర్ రెండోవారంలో బీజేపీ అభ్యర్థుల మొదటి లిస్ట్ విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణకు గిరిజన విశ్వవిద్యాలయం, పసుపు బోర్డ్ లను ప్రధాని ప్రకటించారని, పసుపు బోర్డ్ కోసం ఎన్నో ఏళ్లుగా రైతుల డిమాండ్ ఉందన్నారు. రేపు మోడీ మళ్ళీ తెలంగాణకు వస్తున్నారని, నిజామాబాద్ భారీ బహిరంగ సభలో మోడీ ప్రసంగిస్తారని ఆయన అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ పాలమూరు సభ జరిగిందని కిషన్ రెడ్డి అన్నారు. ఈ నెల 10 న అమిత్ షా తెలంగాణకు వస్తారని, అక్టోబర్ 5, 6 తేదీల్లో రాష్ట్ర స్థాయి సమావేశాలు ఉంటాయన్నారు కిషన్ రెడ్డి. జేపీ నడ్డా రానున్న ఎన్నికల కోసం దిశానిర్దేశం చేస్తారని అన్నారు.

## గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని నిర్మిద్దాం : సిఎం కెసిఆర్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్2:

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నివాళులర్పించారు. దేశానికి గాంధీజీ చేసిన సేవలు, త్యాగాలను ముఖ్యమంత్రి కేసీఆర్ స్మరించుకున్నారు. దేశానికి గాంధీజీ అందించిన ఆశయాలు, సిద్ధాంతాలు, విజయాల స్ఫూర్తి.. తెలంగాణ రాష్ట్ర సాధాన, ప్రగతి ప్రస్థానంలో ఇమిడి ఉంది. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి తెలంగాణ పల్లెలు ప్రతిరూపాలుగా నిలిచాయని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.

